క్లుప్తంగా

వెండి నాగపడగ బహూకరణ



వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని చౌటపల్లి శివాలయంలోని శివలింగానికి రూ.1.50లక్షల విలువ గల వెండి నాగపడగను బహూకరించారు. ఈ మేరకు చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి చొక్కారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మట్టపల్లి అశోక్‌రావు-స్వరూపరాణి దంపతులు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వెండి నాగపడగను ఆలయానికి బహూకరించారు.

నేడు సాంబరెడ్డి సంస్మరణ సభ

చెన్నారావుపేట : చెన్నారావుపేట సహకార సంఘం ఆవరణలో మాజీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ రాదారపు సాంబరెడ్డి సంస్మరణ సభ నేడు (ఆదివారం) నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉదయం 11గంటలకు సభ ప్రారంభం అవుతుందన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరవుతారని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సభ్యులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సప్పట్ల బాబు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాబు మృతదేహంపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు రూ.6, 500 చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, సర్పంచ్ సిద్ధన రమేష్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీత, సాయిలు, పత్తి నాయక్ తండా సర్పంచ్ జాటోత్ స్వామి, అమ్మ రాజేష్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ కీర్తినగర్ శివారులోని కోటిలింగాల ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం చేసి మొక్కుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు దంపతులు, స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంగెం : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జ్యోతి దంపతులు మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయం, చింతలపల్లిలోని భవాని శంకరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



కీసరి సతీష్(ఫైల్)

నర్సంపేట రూరల్ : చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన కీసరి సతీష్(49) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కూతురు వివాహం చేయడంతో అప్పుల పాలయ్యాడు. దీంతో పాటు వ్యవసాయంలో సరైన దిగుబడి రాకపోవడంతో అప్పులు పేరుకపోయి మద్యానికి బానిసయ్యాడు. భార్య సునీత అప్పులు ఎలా తీర్చాలని మందలించడంతో తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం పురుగుల మందు తాగాడు. వెంటనే స్థానికులు గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎస్సై బొజ్జ రవీందర్ తెలిపారు.

ముగ్గురిపై కేసు

చెన్నారావుపేట : ఓ వ్యక్తిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ శనివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఈర్య తండాకు చెందిన అజ్మీరా రాంధాన్‌పై ఇదే తండాకు చెందిన అజ్మీరా కోటి, రాజు, సుగుణ కుటుంబ కలహాల విషయంలో దాడి చేశారని తెలిపారు. రాంధాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



నర్సంపేట: శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చెన్నారావుపేటలో..



చెన్నారావుపేట: సిద్ధేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చెన్నారావుపేట: ఉప్పరపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో..

మార్మోగిన శివనామస్మరణ

జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. స్వామి వారికి సుప్రభాతం, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ఉత్సవ మూర్తుల పంచామృతాభిషేకాలు, ప్రదోషకాల పూజలు, అనంతరం శివాష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పార్వతిపరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను భక్తులు తిలకించి పరవశించిపోయారు.

– సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: కొనాయమాకులలో..



నెక్కొండ: శివాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నెక్కొండ: రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పర్వతగిరి: నృత్యం చేస్తున్న విద్యార్థులు



మాధన్నపేటలో.. సాంస్కృతిక కార్యక్రమాలు



నర్సంపేట రూరల్: విద్యుత్ దీపాల అలంకరణలో..



మహిళ భక్తుల పూజలు



నర్సంపేటరూరల్ : రామలింగేశ్వర ఆలయంలో..



ఖానాపురం: కొత్తూరులో..



వర్ధన్నపేట : ఇల్లందలో శివలింగానికి అభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు



వర్ధన్నపేట శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



నర్సంపేట రూరల్: రామలింగేశ్వర ఆలయంలో..



నల్లబెల్లి: గుండ్లపహాడ్‌లో..



చెన్నారావుపేటలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



దుగ్గొండి: నాచినపల్లి రామాలయంలో..

‘స్థాయిని మరిచి వ్యాఖ్యలు సరికాదు’



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి : టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై స్థానిక ఎంపీపీ అనిమిరెడ్డి స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహబూబాబాద్‌లో అనబోయి మహబూబ్‌నగర్ గ్రామంలో భూకబ్జా చేశారని రేవంత్‌రెడ్డి మాట్లాడారని దానికి మహబూబ్‌నగర్ కట్టపై చెప్పుల దండలను చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తిర్మలాయపల్లిలో జరిగే భూకబ్జాలను త్వరలో బయటపెడతామన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉల్లెంగుల యాదగిరి, మచ్చ కుమారస్వామి, చిర్ర మల్లయ్య, గుగులోతు శ్రీనివాస్, మచ్చ రమేష్, ఇల్లందల భగవాన్, కృష్ణారెడ్డి, ఐత ఉప్పలయ్య, మచ్చ నీలయ్య, సత్యనారాయణ, రామ్మూర్తి, షాపురం సాయిలు పాల్గొన్నారు.

హామీల అమలులో కేసీఆర్ విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

నర్సంపేట : సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడని మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు పట్టణంలో ప్రజా గోస-బీజేపీ భరోసా కార్నర్ సమావేశం పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు కుల భవనాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకపోగా మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, వల్లాజి నరేందర్, ఠాకూర్ విజయ్‌సింగ్, చిలువేరు రజనిభారతి, రేసు శ్రీనివాస్, గుంటి వీరప్రకాశ్, కొంపెల్లి రాజు, రామాంజనేయులు, మల్యాల సాంబమూర్తి, శీలం సత్యనారాయణ, గూడూరు సందీప్, నకినబోయిన అమల, చింతం విజయరాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, ఉపాధి



శిక్షణను ప్రారంభిస్తున్న కుషాల్ భరత్, బాలచంద్ర

హన్మకొండ : నిరుద్యోగులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్టిమల్ల కుషాల్ భరత్, శ్రీకృష్ణ తెలిపారు. హనుమకొండ సుబేదారిలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్, అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుషాల్ భరత్, శ్రీకృష్ణ మాట్లాడుతూ శివరాత్రిని పురస్కరించుకుని 21 రోజుల పాటు శ్రీకృష్ణ డ్రైవింగ్ స్కూల్ సహకారంతో ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు లైసెన్స్ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. తాము చేపట్టిన ఈ కార్యానికి అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచంద్ర సంపూర్ణ సహకారం అందిస్తున్నారని చెప్పారు. మరిన్ని వివరాలకు 93907 54965 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్రాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు మొగిళి

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విడుదల చేస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిళి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని శక్తికేంద్ర ఇన్‌చార్జ్ నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన శనివారం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నీళ్లు, నిధులు, నియమకాల ఊసే లేదన్నారు. హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్మశాన వాటిక, మరుగుదొడ్లు, ఉజ్వల గ్యాస్, పల్లె ప్రకృతి వనం, ఉపాధి హామీ పథకం, ఉచిత రేషన్ బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షుడు మేకల సుమన్, నాయకులు గంగుల రమణారెడ్డి, ఉప్పు రాజు, మురళీ, రవి, రాజేష్‌రెడ్డి, నవీన్, చంద్రమౌళి, రాజశేఖర్, శ్రీను, సుధాకర్, సురేందర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబానికి బీమా భరోసా

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం : పార్టీకోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బోనాల ప్రవీణ్ గత ఏప్రిల్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం కలిగిన ప్రవీణ్‌కు బీఆర్‌ఎస్ సామూహిక బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును శనివారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువులో చెత్తా చెదారం



చెన్నారావుపేట : గ్రామంలోని చెత్తను ట్రాక్టర్‌ల ద్వారా తరలించి డంపింగ్ యార్డ్‌లలో పోయాలి. కానీ మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలోని చెరువు స్థలంలో ప్లాస్టిక్ వస్తువులు, భోజనం చేసిన ప్లేట్స్ విస్తారంగా పడేసి ఉన్నాయి. దీంతో అది చూసిన వారు డంపింగ్ యార్డ్‌లో వేయాల్సిన చెత్త చెరువులో పడేసారని చర్చించుకుంటున్నారు. విచ్చలవిడిగా పడేసిన చెత్తను, ప్లాస్టిక్ వస్తువులను ధ్వంసం చేయాలని, లేదంటే డంపింగ్ యార్డ్‌కు తరలించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సాజిదా బేగంకు పురస్కారం

ఆత్మకూరు : మండలకేంద్రానికి చెందిన సాజిదా బేగం చేస్తున్న సామాజిక సేవను గుర్తించి శనివారం వర్ధన్నపేటలో మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మదర్ థెరిసా అవార్డును అందజేశారు. ఈ అవార్డును ఇసంపెల్లి వేణు, జాన్సన్, ప్రమీల, మహేందర్ అందజేశారు. ఈ సందర్భంగా సాజిదాబేగం మాట్లాడుతూ.. తనకు ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని మరిన్ని సమాజ ఉపయోగకరమైన సేవలను అందిస్తానన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చైర్మన్‌గా రుత్విక్, ప్రిన్సిపాల్‌గా వర్షిత, వెంకన్న, డీఈఓగా నితిన్‌కుమార్, ఎంఈఓగా అజయ్, ఎంపీడీఓగా అంజలి, మణిప్రియ, శ్రీనివాస్, డైరెక్టర్‌గా శిరీష, రాజేష్, రాజేందర్, హరిష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ఎస్సై తోట మహేందర్, హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్, కృష్ణమోహన్, బొనగాల రమేష్, వల్ల వేణు, నవీన్‌కుమార్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పూర్తి కాని అభివృద్ధి పనులు



నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణం

- గదులు లేక చెట్ల కిందే విద్యాబోధన
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి(ఫైల్)

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైనా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అదనపు తరగతి గదులను మంజూరు చేసింది. కానీ వాటికి సంబంధించి నిర్మాణ పనులు 13 నెలలు దాటిన స్లాబ్ లెవల్ వరకే చేరాయి. ఇప్పటి వరకు బిల్లులు రాకపోవడంతో పనులను నిలిపి వేసినట్లు కాంట్రాక్టర్‌ను తెలిపారు. అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గదులలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలకు నాలుగు అదనపు తరగతి గదులు జీఓ గ్రాంట్(సెక్రటరీయట్ స్పెషల్ గ్రాంట్) ద్వారా రూ.48లక్షలు మంజూరయ్యాయి. కాగా పనులను 2021 సంవత్సరంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు స్లాబ్ లెవల్ వరకే పనులు సంబంధించి కాంట్రాక్టర్ చేసి వదిలేశారు. నిర్మాణ పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనులను వేగవంతం చేసేలా కృషి చేయాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు అదనపు గదులు మంజూరయ్యాయని, కాని వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు మంజూరు కాలేదని, దీంతో పనులను నిలిపివేశామని, ఆ బిల్లులు రాగానే మళ్లీ పనులు ప్రారంభిస్తామన్నారు.

బీసీ కులాలు సంఘటితం కావాలి



ఫాతిమానగర్ వద్ద వాహనాల ర్యాలీని ప్రారంభిస్తున్న రవికృష్ణ

కాజీపేట రూరల్ : బీసీ కులాలన్ని సంఘటితం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ మెయిన్ రోడ్‌లో శనివారం కొలనుపాకలో జరిగే మేరు సంఘం మహా సభకు మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి తరలివెళ్లే మేరు సంఘం సభ్యుల వాహనాలకు రవికృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 136 బీసీ కులాలు సంఘటితం అయి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారనికి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నాయకులు తాళ్ల దయానంద్, రాపర్తి సుధాకర్, గట్ల రమేష్, గట్ల నాగేశ్వర్‌రావు, గూడూరు బాలాజీ, కన్నె రవీందర్, సుధకర్, తాళ్ల శ్రీనివాస్, గట్ల వేణుమాధవ్, బొమ్మదేవి రామ్మోహన్, రమేష్ పాల్గొన్నారు.